# తొర్రూరు మున్సిపాలిటీకి మహర్దశ

- 16 వార్డుల్లో రూ.16 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు
- అదనంగా మరో రూ.25కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులు
- గుర్తూరు ఆనకట్ట పునర్ నిర్మాణానికి రూ.12.64కోట్ల నిధులు
- హరిపిరాల నుంచి తొర్రూరు వరకు రోడ్డు వెడల్పుతో బీటీ రోడ్డు నిర్మాణం



15వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం

తొర్రూరు, అక్టోబర్ 3 : మేజర్ జీపీగా ఉన్న తొర్రూరు జిల్లాల పునర్ విభజన తర్వాత ఇక్కడి నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో రెవెన్యూ డివిజన్ కేంద్రంగా అవతరించి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. అప్పటి నుంచి వేగంగా అభివృద్ధి జరుగుతున్నది. తొలి మున్సిపల్ పాలకవర్గ హయాంలో చరిత్రలో నిలిచిపోయే రీతిలో శాశ్వత అభివృద్ధి పనులు ప్రజలకు ప్రయోజనం చేకూర్చబోతున్నాయి. దీర్ఘకాలికంగా ఇక్కడ ప్రజలు ఎదురు చూస్తున్న అనేక అభివృద్ధి పనులకు అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే యతిరాజారావు స్మారక పార్క్, సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, డివైడర్ నిర్మాణం, పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు పూర్తి కాగా తాజాగా సీఎం కేసీఆర్ మంజూరు చేసిన రూ.25కోట్లకు అదనంగా మంత్రి కేటీఆర్ మరో రూ.25 కోట్లు మంజూరు చేశారు. పెద్ద ఎత్తున పట్టణ రూపురేఖలు మార్చేలా మంత్రి దయాకర్‌రావు నేతృత్వంలో కార్యాచరణ రూపొందించారు. ఇందుకు అనుగుణంగా మున్సిపాలిటీలోని 16 వార్డుల్లో నూతనం గా వార్డుకు రూ. కోటీ చొప్పున మొత్తం రూ.16 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించి పనుల నిర్వహణకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు.

***నేడు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన***

తొర్రూరు మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు టీఎఫ్ఐడీసీ నిధులతో శాశ్వత అభివృద్ధి పనులను మొదలు పెట్టబోతున్నారు. రూ.3.50కోట్ల నిధులతో నూతన మున్సిపల్ భవన నిర్మాణం, రూ.9.50 కోట్లతో రోడ్లపై వరద నీటిని మళ్లించేలా అండర్ డ్రైనేజీల నిర్మాణం, రూ.3.50 కోట్లతో తొర్రూరు పెద్ద చెరువు అభివృద్ధి, ట్యాంక్‌బండ్ నిర్మాణం, రూ.3.83 కోట్లతో మన గ్రోమోర్ నుంచి పాల కేంద్రం వరకు వరంగల్-ఖమ్మం హైవేపై డివైడర్ నిర్మాణం, రూ.కోటీ నిధులతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీహాల్, రూ.50లక్షలతో ఎస్సీ శ్మశానవాటిక నిర్మాణ పనులకు బుధవారం మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపన చేయనున్నారు.

***గుర్తూరు అనకట్ట అభివృద్ధికి అడుగులు...***

ఆకేరు వాగుపై గుర్తూరు వద్ద నిర్మించిన అనకట్ట శిథిలావస్థకు చేరుకుని నీరు వృథాగా పోతున్నాయి. ఇక్కడ భారీ చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.12.64 కోట్ల నిధులు మంజూ రు చేశారు. ఈ అనకట్టతో సుమారు 2 కిలోమీటర్ల మేర 8ఎంసీయూటీల సామర్థ్యం కలిగిన నీటి నిల్వ ఉంటుంది. ఆకేరు ప్రవాహ సమయంలో ఈ అనకట్ట ద్వారా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం నుంచి రామన్నగూడెం వరకు, నెల్లికుదురు పెద్ద చెరువులోకి సాగునీరు అందడంతో పాటు చెరువుల్లోకి వరద నీరు చేరుతుంది. ఇక్కడ చెక్‌డ్యాం నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నది. ఈ పనుల ప్రారంభానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. హరిపిరాల-తొర్రూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. అలాగే గుర్తూరు, హరిపిరాలలో బతుకమ్మ చీరలు, క్రీడా సామగ్రి పంపిణీ చేయనున్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో సమగ్రాభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న గోవర్ధన్‌రెడ్డి

కురవి, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో డోర్నకల్ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవి అన్నారు. మండలంలోని నేరడ గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో మంజూరైన రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్నివర్గాలకు సుపరిపాలన అందిస్తున్న బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాలు ఓట్ల కోసం బురద చల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులోఉండే సేవకుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్, అన్నివర్గాల ప్రజల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఎవరెన్ని చెప్పిన కారు గుర్తును విస్మరించొద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లెపాక మధు, నీలం నాగరాజు, వార్డు సభ్యులు మట్టి ఉపేందర్, కోలా మల్లేశ్, మడూరి యాకన్న, మాజీ సర్పంచ్ చొక్కయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇద్దమ్మ, జక్కుల రమేశ్, ఉప్పలయ్య, నరేశ్, మహేశ్, సాగర్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకోవాలి

కురవి, అక్టోబర్ 3 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లఖీంపూర్ ఖేరీలో నలుగురు రైతులు, ఒక విలేకరి మృతికి కారణమైన అశీశ్‌మిశ్రా తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు నల్లపు సుధాకర్, షేక్ మల్సూర్, పోతుగంటి మల్లయ్య, మాలోత్ కిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అజయ్ కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుడిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

## సేంద్రియ వ్యవసాయ క్షేత్ర పరిశీలన

కురవి, అక్టోబర్ 3: మండలం నల్లెల్ల శివారు గాజాతండాలో రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం(రావేప్)లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వరంగల్‌కు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు మంగళవారం సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. గాజాతండాకు చెందిన బాబూలాల్ మూడు సంవత్సరాలుగా చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతును అడిగి తెలుసుకున్నారు. కాగా బాబూలాల్‌ను పుణెలోని ధనవంత్రి కంపెనీ వారు ఆర్గానిక్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

## 13 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

కురవి, అక్టోబర్ 3: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఆధ్వర్యంలో వీరభద్రస్వామి జూనియర్ కళాశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాపర్తి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ నెల 13 వరకు అడ్మిషన్ పొందవచ్చన్నారు. చదువు మధ్యలో ఆపివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి చదువడానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఇంటర్ కోసం టెన్త్ పాసై 15 సంవత్సరాల వయసు పూర్తయినవారు అర్హులన్నారు. పూర్తి సమాచారం కోసం 91107 99595, 94401 15239 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.




## చెప్పుకోండి



1. భూమికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహం ఏది?
2. 1857లో సిపాయిల తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది?
3. అక్షాంశాలు, రేఖాంశాల్లో ఏవి కాలాన్ని సూచిస్తాయి?

## కథ

# దొంగ దొరికిండు

**ఒక** ఊళ్లో ఇద్దరు వ్యాపారులు ఉండేవాళ్లు. వారిలో రహీం నూనెలు అమ్మేవాడు. సలీం కిరాణా సరుకులు, కూరగాయలు అమ్మేవాడు. వీళ్లు మొదట్లో మంచి స్నేహితులు. పక్కపక్కనే పోటీపడి వ్యాపారం చేస్తుండటంతో.. ఇప్పుడు ఇద్దరికీ క్షణం పడటంలేదు. ఒకరు మరొకరిపై గుర్రుగా ఉంటున్నారు. ఒకసారి పెద్ద గొడవ అయింది. ఎవరికి వాళ్లే ఊళ్లో పెద్దమనిషి దగ్గర ఫిర్యాదు చేశారు. ''నేను నూనె అమ్ముకుంటుంటే.. ఈ సలీం వచ్చి నన్ను మాటల్లో పెట్టిండు. నేను ఇంట్లోకి పోయి వచ్చేసరికి.. నా గల్లపెట్టెలో పైసల మూటను మాయం చేసిండు. పైసాపైసా కూడపెట్టుకున్న సొమ్ము అది. దయచేసి నాకు న్యాయం చేయండి!'' అని రహీం పెద్దమనిషితో మొరపెట్టుకున్నాడు. అంతా విన్న తర్వాత పెద్దమనిషి.. ''ఇదంతా నిజమేనా!?'' అని సలీంను అడిగాడు. ''లేదు లేదు! ఆ పైసల ముల్లె నిజంగా నాదే!'' అన్నాడు సలీం. ఇద్దరి వాదనా విన్నాక పెద్దమనిషి ఒక పరీక్ష పెట్టాడు. ఓ పళ్లెంలో నీళ్లు తెప్పించి, మూట విప్పి పైసలన్నీ అందులో పోశాడు. కొద్దిసేపటి తర్వాత ఆ పెద్దమనిషి సలీంను దొంగగా నిర్ధారించాడు. ''అసలు దొంగ నువ్వే! నీకు రెండు వందల రూపాయల జరిమానా విధిస్తున్నా!'' అని చెప్పి, పైసల మూటను రహీంకు అప్పగించాడు. అప్పుడు లబోదిబో మంటూ.. ''తప్పయింది. క్షమించండి!'' అని వేడుకున్నాడు సలీం. అయితే, సలీమే దొంగ అని పెద్దమనిషి ఎలా కనిపెట్టాడో అక్కడ ఉన్నవాళ్లకు అర్థం కాలేదు. అది గమనించిన పెద్దమనిషి.. ''ఈ పైసలను నూనె దుకాణం నడిపే రహీమే పైసాపైసా కూడబెట్టాడు. అందుకే, వీటిని పళ్లెంలోని నీళ్లలో పోయగానే.. పైసలకంటిన నూనె నీళ్ల మీద తేలింది!'' అని అసలు విషయం వివరించాడు.

**● కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**



## పెద్దల మాట

ఇచ్చింది మరిచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకోవడమే.. నిజమైన స్నేహం.

**● మహాత్మా గాంధీ**

**జవాబులు**

చెప్పుకోండి : 1. శుక్రుడు, 2. మీరట్, 3. రేఖాంశాలు
ఆ పదమేంటి? : STAR

## పదసృష్టి



కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Problem

Ex : Role

## టంగ్ ట్విస్టర్స్



Brisk brave brigadiers brandished broad bright blades, blunderbusses, and bludgeons balancing them badly.

## చిటి చేతులు (Little Hands)

## లిటిల్ హ్యాండ్స్

**డి. నితిన్,** కాట్రియాల





పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

## ఆ పదమేంటి?



| | | | |
|---|---|---|---|
| | | | |

R S T A

ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

## జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి.

